నవతెలంగాణ

1

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

మంగళవారం | నవంబర్ 26, 2024 | www.navatelangana.com

కేసులు పెండింగ్‌లో ఉంచొద్దు : ఎస్పీ



నవతెలంగాణ-కామారెడ్డి

కేసులు ఎప్పటికప్పుడు విచారణ పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉంచొద్దని ఎస్పీ సింధుశర్మ సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులపై డిఎస్‌పి, సిఐలను, ఎస్ఐలను అడిగి కేసు ఫైల్స్‌ను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విధులలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని గుర్తించి వారికి అవార్డులు అందజేశారు.

సంక్షేమ పథకాలు ఎగ్గొట్టేందుకు సర్వే

- చర, స్థిర ఆస్తులు అడగడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

సర్వే పేరిట టివి, ఫ్రిడ్జ్, స్కూటర్ లాంటి సాధారణ అంశాలను పరిగణలోకి తీసుకుని సంక్షేమ పథకాలు ప్రజలకు ఎగ్గొట్టే ప్రయత్నం జరిగితే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం వేల్పూర్‌లోని తన నివాసానికి సర్వే కోసం అధికారులు వచ్చారు. వేముల మాట్లాడుతూ వివరాలు ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం లేదు... కానీ నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేను తప్పు అంటూ 'వివరాలు సేకరించడానికి అడ్డమైన వాళ్ళను ఇంటికి పంపిస్తారా' అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పిన తర్వాత వ్యక్తిగత వివరాలు సేకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేను వ్యతిరేకిస్తూ మాట్లాడిన వీడియోను అధికారులకు చూపించారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన గోప్యత హక్కులను విరుద్ధంగా ఆస్తులు, అంతస్తులు, వాహనాలు తదితర స్థిర చర ఆస్తుల వివరాలు ఎలా సేకరిస్తారని అధికారులను ప్రశ్నించారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు

పంట రుణాలకు దూరం

- భూముల రిజిస్ట్రేషన్ పూర్తయినా అందని పాస్‌బుక్కులు
- పట్టాపాస్‌బుక్ లేకపోవడంతో రైతులకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్ల నిరాకరణ
- వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీకి అప్పులు తీసుకుంటున్న రైతులు

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం తానాకుర్ది(చిన్నతాడెం) గ్రామానికి చెందిన పునాకర్‌రెడ్డి అనే రైతు తన తల్లి నుంచి వారసత్వంగా వచ్చిన రెండెకరాల భూమిని తన పేరు పైన పట్ట మార్పిడి చేసుకున్నాడు. గత మూడు నెలల నుండి పాస్ బుక్ కోసం ఎదురుచూస్తున్నాడు. కానీ ఇప్పటికీ అందలేదు. ఇటీవల పంట రుణం అవసరమై తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌ను సంప్రదిస్తే.. ఒరిజినల్ పట్టాపాస్ బుక్ ఇస్తేనే రుణం ఇస్తామని చెప్పారు. పట్టాపాస్‌పుస్తకం అందక.. చివరికి ప్రయివేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీకి అప్ప తెచ్చుకున్నాడు. ఈ పరిస్థితి ఒక పునాకర్‌ది మాత్రమే కాదు.. ఇటీవల పంట భూములు కొనుగోలు చేసిన వారికి, వారసత్వంగా సంక్రమించిన భూములను తమ పేర్లపై రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు సైతం ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. తహసీల్దార్‌ను అడిగితే నేరుగా ఇంటికే పోస్టల్‌లో వస్తుందని చెప్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.


-నవతెలంగాణ, మోపాల్

నవతెలంగాణ-మోపాల్



మోపాల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ ఆఫీస్‌తో పాటు జిల్లా కేంద్రంలోని వివిధ మండలాల్లో కూడా భూమి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ అయిన తర్వాత కూడా సరైన సమయానికి పట్టాపాస్ బుక్ రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందికి గురికావాల్సి వస్తుంది. ముఖ్యంగా రైతులు తమ వారసత్వ భూముల రిజిస్ట్రేషన్ ద్వారా కానీ లేదా ఇతరుల నుంచి భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత సరైన సమయంలో పట్టాపాస్ బుక్ రాకపోవడంతో బ్యాంకుల నుండి క్రాప్‌లోని తీసుకోవడానికి సాధ్యం కావడం లేదు. కచ్చితంగా ఒరిజినల్ పట్టా పాస్‌బుక్ ఉన్నప్పుడే బ్యాంకర్లు క్రాప్ లోన్ రైతులకు మంజూరు చేస్తున్నారు.

కానీ అవి అందకపోవడంతో రైతులు పెట్టుబడి సహాయం కోసం ప్రైవేట్ వ్యక్తుల నుండి అధిక వడ్డీ రూపంలో డబ్బులు అప్పుగా తీసుకోవాల్సి వస్తుంది. అదే ఒకవేళ క్రాప్‌లోన్ తీసుకొని ఉంటే తక్కువ వడ్డీకే రుణాలు అందే అవకాశం ఉంది. రైతులు భూమి కొనుగోలు చేసినప్పుడే డిడి రూపంలో మార్కెట్ వాల్యూ ప్రకారం భూమి కొనుగోలుకు అలాగే పాస్ బుక్‌కు కావాల్సిన దాదాపు 300 రూపాయలను ప్రభుత్వానికి డిడి రూపంలో చెల్లిస్తున్నారు. పంట భూముల రిజిస్ట్రేషన్ కూడా ధరణి వెబ్‌సైట్ రూపంలో ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. కనీసం ఒక బుక్కు ప్రింట్ అవ్వడానికి 10 నుండి 15 రోజులు సమయం పట్టినా కూడా పర్వాలేదు. కాకపోతే మూడు నుండి నాలుగు నెలల సమయం పడుతుంది. దీనివల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దీనిపైన ప్రత్యేక దృష్టి సారించి రిజిస్ట్రేషన్ అయిన వెంటనే రైతులకు పట్టాపాస్ బుక్ అందే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.



దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తాం

నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్

పట్టాపాస్ పుస్తకాలు రాకపోవడంపై నవతెలంగాణ ఆర్డీవోను సంప్రదించగా.. ఇది తమ పరిధి కాదని పై నుంచి డైరెక్ట్‌గా పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా రైతుకులకే అందుతాయని తెలిపారు. ఒకవేళ అందకపోతే రైతులు తన దగ్గరికి వచ్చి అప్లికేషన్ ఇచ్చినట్లయతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు రాత పరీక్ష లేకుండా రెగ్యూలర్ చేయండి

సీఐటీయూ డిమాండ్.. కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-కంఠేశ్వర్

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని, వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎంలందరినీ రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కల్టెరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో 2000వ సంవత్సరం నుంచి నేటి వరకు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఎ.ఎన్.ఎమ్.లు రెగ్యులరైజెషన్, కనీస వేతనాలు, ఇతర చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయాలని దశాబ్దాల తరబడి దశలవారి ఆందోళనలు, పోరాటాలు, నిరవధిక సమ్మెలు చేపట్టినా.. పాలకులు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని అన్నారు. గతంలో సమ్మె సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ కమిటి ఏఎన్ఎం లతో సమావేశం జరిపి వారి సమస్యల పరిష్కారం కోసం సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని మోమోలో పేర్కొన్నారు. కానీ ఈ కమిటి ఇప్పటి వరకు సమావేశం కాలేదు. పైగా ఈ కమిటీ రిపోర్టు లేకుండానే 2024 డిసెంబర్ 29వ తేదిన రాత పరీక్ష ఉంటుందని ప్రకటించడం వలన ఎ.ఎన్.ఎమ్.లు తీవ్ర ఆందోళన చెందుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ త్రిసభ్య కమిటీని ఎ.ఎన్.ఎమ్.లతో సమావేశ పరిచి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఎ.ఎన్.ఎమ్.లకు రాత పరీక్ష లేకుండ రెగ్యులర్ చేయాలిలని, సర్వీస్ వెయిటేజీ 50 మార్కులు ఇవ్వాలని, వయోపరిమితిని ఎత్తి వేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, ఏఎన్ఎం జిల్లా నాయకురాలు ప్రమీల, పుష్ప, కవిత, సావిత్రి సరోజ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 95 ఫిర్యాదులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి

- ధరణి రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ మకరంద్



మాట్లాడుతున్న మకరంద్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ధరణి సమస్యలు త్వరగా పరిష్కరించాలని ధరణి రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ మకరంద్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సోమవారం సందర్శించి ధరణి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఆర్డీవో రాజగౌడ్, తహసీల్దార్ కిరణ్మయితో మాట్లాడుతూ ధరణి సమస్యలు ఏ విధంగా పరిష్కరిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రత్యక్షంగా గిఫ్ట్ డిడి ఏ విధంగా చేశారో ప్రత్యక్షంగా చూశారు. ఫీల్డ్ లేవల్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గజాల భూమిని, రెండు నుంచి మూడు గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేయరాదని, నాలా కన్వర్షన్ చేయించుకున్న తర్వాతనే చేయాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ధరణిలో చేసినటువంటి కొన్ని పనులను చూసి సంతృప్తి చెందారు. కొన్ని పనులను కొన్ని సమస్య వలన చేయరాదని తెలియజేశారు. గతంలో ధరణి రాకముందు ఒక వ్యక్తి వేరే వ్యక్తికి తన భూమిని అమ్ముకున్నప్పుడు అతను రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు కానీ పహానిలో గాని ఆన్లైన్ గాని ఎంటర్ చేయించుకోనందున, అదే వ్యక్తి అదే భూమిని వేరే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయించినప్పుడు ధరణిలో గాని ఆన్లైన్లో గాని ఎవరికి ఎంట్రీ చేయడానికి ప్రాధాన్యత ఇస్తారో అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, రెవెన్యూ సిబ్బంది, ధరణి కంప్యూటర్ ఆపరేటర్ తదితరులు ఉన్నారు

కూతురుతో కలిసి చెరువులో దూకిన తండ్రి

- అనారోగ్య సమస్యలతో తీవ్ర కలత
- ఆస్పత్రి ఖర్చులతో అప్పుల భారమై బలవన్మరణం

నవతెలంగాణ-మోపాల్/కంఠేశ్వర్



రఘుపతి క్రాంతి, నేహా మృతదేహాలు..



రోధిస్తున్న భార్య



క్రాంతి, నేహ(సర్కిల్‌లో ఉన్న చిన్నారి)

అనారోగ్య సమస్యలు, అప్పుల బాధతో తీవ్రంగా కలత చెందిన ఓ తండ్రి.. తన 18 నెలల కూతురుని తీసుకొని చెరువులో దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాదకర ఘటన నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం లోని న్యాల్‌కల్ చెరువులో చోటుచేసుకుంది. మోపాల్ ఎస్సై యాదగిరి గౌడ్, స్థానికుల వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాజుల్‌పేట్ బోయిగల్లీకి చెందిన రఘుపతి క్రాంతి (35) మానసలు దంపతులకు 18 నెలల నేహాతో పాటు మరో ఆరు నెలల కూతురు ఉంది. రఘుపతి క్రాంతి ధర్మారంలోని గురుకుల పాఠశాలలో ఔట్ సోర్సింగ్ ద్వారా కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా తన పెద్ద కూతురు నేహ (18 నెలలు) పుట్టినప్పటినుండే మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. దీంతో ఆమెకు గత కొన్ని నెలలుగా నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. దీంతోపాటు ఇటీవల కాలంలో క్రాంతి భార్య మానసకు రొమ్ము క్యాన్సర్ రావడంతో సర్జరీ చేయించారు. వీరిద్దరికి అనారోగ్య సమస్యతో చికిత్సలు నిర్వహించగా భారీగా అప్పులు పెరిగిపోయాయి. చాలీచాలని వేతనంతో పాటు భార్య కూతురి అనారోగ్య సమస్య అందుకు చేసిన ఖర్చు అతనిని తీవ్ర మానసిక వేదనకు గురిచేసింది. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఆదివారం తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకున్నాడు. అందరూ నిద్రిస్తున్న సమయంలో సోమవారం తెల్లవారుజామున మూడు గంటలకు తన పెద్ద కూతురు నేహాను నిద్రలేపి బైక్‌పై న్యాల్‌కల్ గ్రామానికి చేరుకొని మాసాని చెరువులో కూతురుతో పట్టుకొని దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

తాను జీవితంపై విరక్తి చెంది చనిపోతున్నానని, తన కూతురు మానసికంగా పడుతున్న క్షోభను చూడలేక బలవన్మరణానికి పాల్పడుతున్నట్టు సూసైడ్‌నోట్ రాశాడు. న్యాల్‌కల్ చెరువులో ఆత్మహత్య చేసుకుంటున్నట్టు రాయడంతో కుటుంబీకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా ఉదయం 11 గంటల ప్రాంతంలో ఇద్దరి మృతదేహాలు లభించగా.. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. భర్త కూతురి మృతదేహాలను చూసిన క్రాంతి భార్య మానసతో పాటు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో బోయిగల్లి ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ తెలిపారు.

న్యాయవాదిపై దాడి ఖండించిన బార్ అసోసియేషన్

నవతెలంగాణ-కంఠేశ్వర్



నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

నిజామాబాద్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మహమ్మద్ ఖాసీమ్‌పై ఖాన్ బ్రదర్స్ భౌతిక దాడి చేయడాన్ని నిరసిస్తూ జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ హల్‌లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలోని ఖిల్లారోడ్ ప్రాతంలో ఉన్న న్యాయవాది మహమ్మద్ ఖాసీమ్ కార్యాలయ స్థలాన్ని అమ్మివేయాలని లేదంటే చంపివేస్తామని బెదిరించి, ఆదివారం ఖాసీమ్ కార్యాలయంలో ఉన్న సమయంలో అర్షద్ ఖాన్, ముజఫర్ ఖాన్, ముజాయిద్ ఖాన్ దాడి చేసి తీవ్రంగా గాయపరచడం వారి గుండాగిరిచేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. వారిపై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయని వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఖాసీమ్ కార్యాలయం స్థలాన్ని అమ్మాలని దుర్మార్గపు చర్యకు దిగడం సహించారానిదని ఆయన అన్నారు. నేరపూరిత కుట్రచేసి, ఒక ప్రణాళిక ప్రకారం హింసించడం ఖాన్ బ్రదర్స్ క్రూరత్వానికి నిదర్శనమని ఆయన అన్నారు. నిజామాబాద్ నగరంలో ఖాన్ సోదరుల మాఫియా రౌడీఇజం అకృత్యాలు అరాచకాలు నిజామాబాద్ నగరంలో పెరిగిపోయారని వాటిని తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. పోలీసులు తక్షణమే చర్యలు తీసుకొని నగరంలో శాంతిభద్రతలు కాపాడాలని రాష్ట్రంలో న్యాయవాద ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం బైక్ ర్యాలీగా వెళ్లి ఏసీపీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఎర్రం గణపతి, తుల గంగాధర్, పరుచూరి శ్రీధర్ న్యాయవాది మహమ్మద్ షాదుల్లా ,ఖాసీమ్ కుమారుడు, న్యాయవాది మహమ్మద్ ఖాలీద్ బార్ ఉపాధ్యక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి సురేష్ దొన్పాల్, కోశాధికారి దీపక్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ఊరికి దూరంగా తంబాకు బట్టీలు ఏర్పాటు చేసుకోవాలి

నవతెలంగాణ-రెంజల్



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

రెంజల్ మండలం కందకుర్తి గ్రామంలో పొగాకు బట్టీలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్టు గ్రామస్తులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో బట్టీలను గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఏర్పాటు చేయాలని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ సూచించారు. సోమవారం ఘటన స్థలానికి వెళ్లి గ్రామపంచాయతీలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రైతులు పండించిన పొగాకు పంట బట్టీలను గ్రామంలోని ఏర్పాటు చేయడం వల్ల కాలుష్యం ఏర్పడుతుందని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించామన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో పాటు, కాలుష్య నివారణ మండలి ద్వారా తనకు ఆదేశాలు వచ్చాయని, దీంతో గ్రామంలో దండోరా వేయించి ప్రతి రైతు కిలోమీటర్ దూరంలో ఈ పొగాకు బట్టీలను ఏర్పాటు చేసుకోవాలని ప్రచారం చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని సహకరించాలన్నారు. ఈ విషయంపై కాలుష్య నివారణ మండలి తో పాటు, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్లకు సమగ్ర నివేదికను అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, ఇన్చార్జి గ్రామ కార్యదర్శి భాస్కర్, గౌతమ్, రైతులు ఖలీద్ బేగ్, సిరాజ్, ప్రసాద్ గ్రామ యువతా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి, రైల్వే లైన్‌లకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ డిమాండ్



మాట్లాడుతున్న బండారు రవికుమార్

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా అభివృద్ధికి రైల్వే సంస్థకు కేంద్ర ప్రభుత్వం నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం రెండో రోజు పార్టీ కార్యాకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. బండారు రవికుమార్ హాజరై మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు నిధులను కేటాయించాలని కోరారు. జిల్లాలో వ్యవసాయం అభివృద్ధిలో ముందుకు పోవాలంటే రైల్వే రంగానికి ఆర్మూర్ నుంచి అదిలాబాద్ రైల్వే లైన్ ఏర్పాటు చేయటానికి బోధన్ టు బీదర్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం నిజామాబాద్ నుండి హైదరాబాద్ డబల్ గేజ్ లైన్ నిర్మాణానికి తగిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేటాయించాలని అప్పుడే ఈ జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన వారవుతారని అన్నారు.

గత ఎన్నికల కన్నా ముందు నిజామాబాద్ జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తామన్న పసుపు బోర్డును ఐదు సంవత్సరాల కాలంలో ఏర్పాటు చేయకపోగా ఎన్నికల కన్నా ముందు ప్రధానమంత్రి తో మరొకసారి ప్రకటన చేయించి ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని గెలిచిన ఈ కాలంలో కూడా జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టకపోవడంతో జిల్లా రైతాంగాన్ని మోసం చేయడమే అని అన్నారు. జక్రాన్ పల్లి ప్రాంతంలో ఏర్పాటు చేస్తామన్న విమానాశ్రయానికి భూమి కేటాయింపు జరిగినప్పటికీ నిధులను కేటాయించకుండా నిర్లక్ష్యం చేయటం సరైనది కాదని వెంటనే నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈరోజు క్లాసుల్లో పార్టీ జిల్లా నాయకులు సురేష్, విగ్నేష్, సుజాత, నన్నే సాబ్, గంగాధర్, సాయిలు, ఎల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ విధానాలకు ఆకర్షితులై పార్టీ ప్రజా సంఘాల్లో పనిచేయటానికి అడ్వకేట్ మంజిత్ సింగ్ సీపీఐ(ఎం) చేరారు.



హాజరైన పార్టీ ముఖ్య కార్యకర్తలు

పోటీలోనే కాదు పాఠశాలల్లో సైతం నాణ్యమైన భోజనం అందించండి : డీఈవో

నవతెలంగాణ-కామారెడ్డి



భోజనాల రుచి చూస్తున్న డీఈవో

మధ్యాహ్న భోజన పోటీల్లో వండినట్లు వంటలను పాఠశాలల్లో వండి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అన్నారు. సోమవారం జిల్లాస్థాయి మధ్యాహ్న భోజన పోటీలను జిల్లా స్థాయిలో మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఒక్కొక్కరు చొప్పున మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు. దీనిలో ప్రథమ బహుమతి గాంధారి మండలానికి, ద్వితీయ బహుమతి భిక్కనూర్ మండలానికి, తృతీయ బహుమతి మాచారెడ్డి మండలం వాళ్ల గెలుచుకున్నట్టు తెలిపారు. నగదు బహుమతిని డీఈవో అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్ కృష్ణ చైతన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగా కిషన్, ఎన్జీవో ప్రతినిధి రవి, ఉపాధ్యాయులు భవాని, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
నిజామాబాద్
మంగళవారం | నవంబర్ 26, 2024 | www.navatelangana.com

టీజీవో అధ్యక్షుడికి సన్మానం


అలుక కిషన్‌ను సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో టీజీఓ అధ్యక్షులు అలుక కిషన్‌ను ఘనంగా సన్మానించారు. నగరంలోని తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో అధ్యక్షులు రవీంధర్ అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీజీఓ అధ్యక్షులు అలుక కిషన్‌కు దేశరత్న అవార్డు రావడం గర్వకారణమన్నారు. టీఎన్జీఓ అధ్యక్షునిగా, జెఏసీ చైర్మన్‌గా, కరోనా 19 సమయంలో అలుక కిషన్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కే. బోజగౌడ్, ఆశయ్య, పండరినాథ్, రాజారాం, స్వామిదాస్, బాజగౌడ్, రవీందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, గంగా కిషన్ పాల్గొన్నారు.

ఉచితంగా మధుమేహ పరీక్షలు


మధుమేహ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా షుగర్ రక్త పరీక్షలు నిర్వహించారు. ఈనెల 19 నుంచి 25 వరకు జరిగిన వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షులు అందే వెంకటగిరి తెలిపారు. ఈ సందర్భంగా 52 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించామని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి ద్యావతి పోశెట్టి, ట్రెజరర్ కట్కే శ్రీనివాస్, సభ్యులు చౌటి కిషన్, భూస రత్నాకర్, కళ్యాణ్ రాజేందర్, డాక్టర్ రాజు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సేవాకార్యక్రమాలు విరివిరిగా చేపట్టాలి


మాట్లాడుతున్న డివిజనల్ సొసైటీ చైర్మన్ గున్నాల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-బాల్కొండ

ఆర్మూర్ డివిజన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గున్నాల వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన సోమవారం మండల కేంద్రంలోని వి కన్వెన్షన్ హాల్‌లో రెడ్ క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా మూడు సంవత్సరాల నుంచి జరిగిన వివిధ సేవా కార్యక్రమాల గురించి రక్తదాన శిబిరాల గురించి వెంకటేష్ గౌడ్ తెలిపారు. భవిష్యత్తులో అన్ని మండలలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు విరివిరిగా చేపట్టాల్సిందిగా జిల్లా చైర్మన్ సూచించారు. సొసైటీలో సభ్యత్వ నమోదు గురించి జిల్లా ట్రెజరర్ కరిపె రవీందర్ వివరించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరీ అరుణ్ బాబు, ఆర్మూర్ డివిజన్ రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డివిజన్ కమిటీ సభ్యులు, జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు, మండల చైర్మన్లు, వైస్ చైర్మన్లు పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను

- సన్మానించిన టీఎన్జీవోఎస్ బృందం


పిసిసిని అధ్యక్షుడిని సన్మానిస్తున్న టీఎన్జీవోఎస్ బృందం

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం మహేష్‌కుమార్‌గౌడ్ టీఎన్జీవో నూతన జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాశెట్టి సుమన్ కుమార్‌ను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుమన్ కుమార్ ఉద్యోగుల సమస్యలపై చర్చించగా పీసీసీ అధ్యక్షులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్రభాద్యులు పోల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుడికందుల సంజీవయ్య, కోశాధికారి టి.దినేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి సన్మానం


ఉపాధ్యాయులు కోకిల నాగరాజును సన్మానించిన్న పాఠశాల బృందం

నవతెలంగాణ-ఆర్మూర్

లలిత కళల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం ద్వారా వారికి మానసిక ఆనందం కలుగుతుందని, తద్వారా విద్యార్థులు చురుకుగా , ఉల్లాసంగా తయారు అవుతారని ఈ విషయంలో నాగరాజు చేస్తున్న సేవలకు గాను నేషనల్ భారత్ సేవా పురస్కారం అందుకోవడం ఆనందదాయకం అని కోమన్ పల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కవిత అన్నారు. ఆదివారం కోకిల నాగరాజు హైదరాబాదులో సత్యసాయి ఆడిటోరియంలో నేషనల్ భారత్ సేవా పురస్కారం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞశర్మ, నాటక కళా రంగ మేటి వేదాంతం రాధేశ్యామ, ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఉన్నత పాఠశాలలో నాగరాజుకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు నాగరాజును ఆదర్శంగా తీసుకొని లలిత కళలు అభ్యసిస్తూ కళా రంగంలో రాణించాలని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి ఆర్ టి యు అధ్యక్షులు గోపాల్, వినోద్, చిన్నయ్య జె.వినోద్, భగవంతు రావు, లక్ష్మీ బాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సత్కారం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కమ్మర్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించి బదిలీ పై మండలంలోని చౌట్ పల్లి గ్రామ పంచాయతీకి వెళ్లిన పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్‌ను ఘనంగా సత్కరించారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్ తదితరులు శాంతి కుమార్ ను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా ఎనలేని సేవలు అందించిన శాంతి కుమార్ బదిలీపై వెళ్లడం బాధాకరమని పేర్కొన్నారు. తమలో ఒకడిగా కలిసిపోయి కమ్మర్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గంగాజమున, కాంగ్రెస్ నాయకులు పాలెపు చిన్న గంగారం, వూట్నూర్ ప్రదీప్, నూకల బుచ్చి మల్లయ్య అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా భాస్కర్, ఉపాధ్యక్షులుగా రాజేందర్

నవతెలంగాణ-ఏర్గట్ల

పీఆర్టీయూ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సమ్మేళన కార్యక్రమంలో తాళ్ళ రాంపూర్ పాఠశాలకు చెందిన ఘటాడి భాస్కర్‌ను రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా, ఏర్గట్ల పాఠశాలలో పనిచేస్తున్న కే. రాజేంధర్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.మోహన్ రెడ్డి, జి.కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్గట్ల పీఆర్టీయూ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కృష్ణ ప్రసాద్, రాజశేఖర్‌లు నూతనంగా ఎన్నికైన పీఆర్టీయూ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

సమన్వయంతో ఉంటే సమస్యలు దూరం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి
- సీనియర్ సివిల్ జడ్జ్ పద్మావతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలను పూజించినట్టేనని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వారెడ్డి పేర్కొన్నారు. కుటుంబంలోని మహిళల మధ్య సఖ్యత సమన్వయం ఉన్నప్పుడు ఎలాంటి సమస్యలు తలెత్తవని వారు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో గల జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ హింస వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్‌స్ట్రక్షన్‌లో నిర్వహించ బడుతున్న సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, ట్రైనీ కలెక్టర్ సాకేత్ కుమార్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వా రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతున జడ్జీ పద్మావతి

మాట్లాడుతూ.. ప్రస్తుత మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇంకా మహిళలపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబంలో అమ్మాయి అబ్బాయి అని తేడా చూపిస్తూ పెంచడం వల్ల కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని వారు చెప్పారు. తల్లిదండ్రులు ఆడవారి పట్ల గౌరవంగా ఉండడం, మంచి నడవడిక పద్ధతులు నేర్పినట్లయితే అదే నడవడికతో పిల్లలు ఉంటారని తెలి పారు. కుటుంబ పెద్దలను గౌరవిస్తే అది చూసి ముందు తరాల పిల్లలు కూడా గౌరవించడం నేర్చుకుంటారని తెలి పారు. మహిళల సంరక్షణార్థం ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన ఇంట్లో పెద్దలు మంచి చెడు చెప్పకపోతే నైతిక విలువలు కోల్పోయి మహిళలపై దాడులకు పాల్పడుతారని తెలిపారు. కొన్ని వేల గృహహింస కేసులు, వరకట్న వేధింపుల కేసులు నమోదు కావడం బాధాకరంగా ఉందని న్యాయమూర్తి పద్మావతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు మహిళలు ప్రదర్శించిన నాటక ప్రదర్శనలు అబ్బురపరిచాయి. నాటక ప్రదర్శన చేసిన చిన్నారులను వివిధ రంగాల్లో సేవలు అందించే మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, సఖి అడ్మినిస్ట్రేషన్ భానుప్రియ, కౌన్సిలర్లు, సఖి సిబ్బంది పాల్గొన్నారు.

హింసకు వ్యతిరేకంగా పోరాడాలి

అంతర్జాతీయ మహిళ హింస వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం సందర్భంగా (ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్) ఆధ్వర్యంలో సోమవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలోగల మెప్మా హాల్‌లో ఫెడరేషన్ మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎల్ఎస్ఎ సివిల్ జడ్జ్ పద్మావతి, జిల్లా మెడికల్ హెల్త్ అధికారి రాజశ్రీ, మెప్మా ఆఫీస్ నుండి శోభారాణి మాధురి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలపై జరిగే హింసను తగ్గించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన అవసరం అని తెలిపారు. మహిళల చట్టాల గురించి క్లుప్తంగా వివరించారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని అలాగే ప్రతి విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.వర్డ్ ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజేష్, ట్రైనింగ్ కొర్డినటర్ ధర్మేంద్ర, కౌన్సిలర్ కిరణ్మయి, వర్డ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో ఎన్నో లాభాలు

- ఐకెపి డీపీఎం మారుతి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రైతుల శ్రేయస్సు కోసమే మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసినట్టు ఐకెపి జిల్లా ఫామ్ విభాగం డిపిఎం మారుతి అన్నారు. బాల్కొండ నియోజకవర్గం పరిధిలో శ్రీరాంసాగర్ మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీని రిజిస్టర్ చేశారని, దానికి అనుబంధంగా అన్ని మండలాలలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా జరిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం మారుతి మాట్లాడుతూ గ్రామాల నుంచి రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా జరిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడం కోసమే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు వంటి అవసరాలను స్థానికంగా తీర్చుకోవడానికి ఈ సంఘాలను వేదికగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల వ్యవసాయ అధికారి టీ.రమ్యశ్రీ మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయంతోపాటు వ్యవసాయ అనుబంధ రంగాల్లో కూడా రాణించాలని సూచించారు. పంటలను పండించడం కాకుండా అనుబంధంగా చిన్న చిన్న చేపకొలను ఏర్పాటు, కోళ్ల పెంపకం, మినీ డైరీల ఏర్పాటు వంటివి చేపట్టాలని ఇందుకు ఐకెపి ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా ఇస్తున్న రుణాలను వాడుకోవాలన్నారు. ఐకెపి ద్వారా రైట్ ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇందుకు అవసరమైన సహకారాన్ని తన నుంచి అందజేస్తామని పేర్కొన్నారు. మండల ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఇకనుంచి బలోపేతం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించినట్లు తెలిపారు. ఆమేరకు కమ్మర్ పల్లి మండలాన్ని సమీకృత వ్యవసాయ క్లస్టర్ కింద


మాట్లాడుతున్న ఐకెపి డీపీఎం మారుతి

ఎంపిక చేసినట్టు తెలిపారు. ఎంపిక చేసిన వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు చేపట్టే వారికి 35 శాతం సబ్సిడీతో రైతులకు రుణాలు సైతం అందజేయనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో శ్రీరామ్ సాగర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ బాల్కొండ నియోజకవర్గం అధ్యక్షురాలు గంగమణి, డైరెక్టర్ గంగమ్మ మండల సమాఖ్య అధ్యక్షురాలు రోజారాణి, కార్యదర్శి వాసవి, అన్ని గ్రామాల నుంచి విచ్చేసిన మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులు, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, ఫుడ్ ప్రాసెసింగ్ మినీ యూనిట్స్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందిస్తా

- ప్రజా సంక్షేమానికి నిర్విరామ కృషి
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగు అనిల్ గౌడ్

నవతెలంగాణ-ఆర్మూర్

అందుబాటులో ఉండి జిల్లా ప్రజలకు సేవలను అందిస్తానని, ప్రజా సంక్షేమానికై నిర్విరామ కృషి చేస్తూ, సమస్యలపై వెనువెంటనే స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్టు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగు అనిల్ గౌడ్ సోమవారం తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలో అమలు చేసిన విప్లవాత్మక పథకాలు , సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు చేర్చేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. 19 99 నుండి కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని తీర్చినట్టు తెలిపారు. ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా 2011లో పనిచేసినట్టు, వేల్పూర్ మండలంలోని సాహెబ్ పేట, జాన్కంపేట గ్రామా లకు సర్పంచ్ గా పనిచేసి గ్రామంలో మహిళా సం ఘం భవనం ,గ్రామప ంచాయతీ బిల్డింగులు, సిసి రోడ్లు డ్రైనేజీలు సైత ం నిర్మించినట్టు తెలిపారు. పిసిసి కార్యవర్గంలో చోటు దక్కితే మరిన్ని సేవలు అందిస్తానని అన్నారు.

పిసిసి అధ్యక్షునికి ప్రధాన అనుచరుడిగా...

పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు ప్రధాన అనుచరుడిగా ఉంటూ సేవా కార్యక్రమాలు



నిర్వహిస్తున్నారు. విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్ పార్టీలో అంచలంచెలుగా ఎదిగి పిసిసి పదవిలో ఉన్న మహేష్ కుమార్ గౌడ్ సూచనలు, సలహాలతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేసేందుకు సిద్ధమవుతున్నారు.

జిల్లా ప్రజలకు సేవలందిస్తా.. రంగు అనిల్ గౌడ్, సీనియర్ నాయకులు-సాహెబ్‌పేట

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే 6 గ్యారంటీలలో రెండు అమలు చేసిందని, ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సమగ్ర కుటుంబ సర్వే చేపట్టడం, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.

బాధిత కుటుంబానికి మానాల పరామర్శ

నవతెలంగాణ-ఏర్గట్ల


కుటుంబాన్ని పరామర్శిస్తున్న మానాల

మండల కేంద్రానికి చెందిన బద్దం లింగారెడ్డి తల్లి ఇటీవలే మరణించడంతో ఆయన కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సోమవారం పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేంఢ్ల రమేష్, మండల మైనార్టీ అధ్యక్షులు మునిరోద్దీన్, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగాప్రసాద్, జిల్లా జనరల్ సెక్రెటరీ రవి రెడ్డి , నాయకులు గజేంధర్, చిన్న సంజీవ్, రొక్కెడ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలు తనిఖీ

నవతెలంగాణ-బాల్కొండ


తనిఖీ చేస్తున్న ఎంపీడీవో

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వసతి గృహాలను సోమవారం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి మండల కేంద్రంలోని మోడల్ కళాశాల బాలికల వసతి గృహాన్ని సంద ర్శించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు అందిస్తున్న భోజనం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వంటగదిలోనీ పదార్థాల నిల్వలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా సన్నాహక సమావేశం

నవతెలంగాణ-బాల్కొండ


మాట్లాడుతున్న మండల అభివృద్ధి అధికారి

సీఎం కప్ టోర్నీ కోసం సోమవారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వాహకులు ప్రత్యేకంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ 'గ్రామీణ యువ క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సీఎం కప్ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడలను రెండు అంచెల్లో(గ్రామీణ, మండల,) పోటీలను నిర్వహిస్తామన్నారు.డిసెంబర్ 7, 8 తేదీలలో గ్రామ స్థాయిలో, డిసెంబర్ 10 నుంచి 12వ తేదీ వరకు మండల స్థాయిలో సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి విజయ భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీధర్, మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ తెలిపారు. ఈ క్రీడోత్సవాల్లో గ్రామాల నుంచి క్రీడాకారులు హాజరు కానున్నట్లు వారు చెప్పారు. ప్రత్యేకించి శానిటేషన్, మెడికల్, కార్యక్రమాల నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్రీడల నిర్వహణ, ఎంపికల కమిటీలో సంబంధిత క్రీడా కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులను భాగస్వాములను చేసినట్లు పేర్కొన్నారు. క్రీడాకారులు సకాలంలో హాజరయ్యేలా సంబంధిత గ్రామ సెక్రటరీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామ కార్యదర్శి తమ గ్రామస్థాయిలో క్రీడలను డిసెంబర్ 7, 8 తేదీ లోపల నిర్వహించి సెలక్షన్ టీములను మండల టోర్నమెంట్‌కు డిసెంబర్ 10న మండల అభివృద్ధి అధికారి బాల్కొండ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని సూచించారు. పలు విభాగాలలో టీములను ఎంపిక చేసి మండల స్థాయికి పంపాలని తెలిపారు. క్రీడాకారులు పూర్తి వివరాలకు 9618088086 ను సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గంగా మోహన్ , పంచాయతీ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, మండల క్రీడల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, పిఆర్టియు మండల అధ్యక్షులు వేముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంత్య క్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని కిసాన్ నగర్ గ్రామానికి చెందిన నాకెపు గంగాధర్ సోమవారం మృతి చెందారు. టీజీ ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ విచారం వ్యక్తం చేస్తూ అంత్యక్రియల కోసం 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కనికారపు గంగాధర్ తెలిపారు.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

- భీమ్ ఆర్మీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాజ్యాంగ రచయిత అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి అని బిమ్ ఆర్మీ జిల్లా కార్యదర్శి బత్తుల కిష్టయ్య డిమాండ్ చేశారు.ఆదివారం జగిత్యాల జిల్లాలో ఆదివారం అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసంచేయడాన్ని నిరసిస్తూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం భీమ్ ఆర్మీ జిల్లా కార్యదర్శి బత్తుల కిష్టయ్య, జిల్లా అధ్యక్షులు మదాలే అజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే మూల కారణం అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి ధ్వంసం చేసిన ఆ దుండగులను వెంటనే అరెస్ట్ చేసి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దుండగులపై ప్రభుత్వం చర్యలు తీసుకొకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ సిహెచ్ వెంకటరమణ, పట్టణ అధ్యక్షులు విజయ సాలంకే, సక్కి ప్రభాకర్, జి.సాయినాథ్, కే. అనిల్, మారుతి, దీపక్, సచిన్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

సమీకృత గురుకుల పాఠశాల మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-బాల్కొండ

మండలకేంద్రంలో సమీకృత గురుకుల పాఠశాల మంజూరు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు సోమవారం భారత మానవ హక్కుల కౌన్సిల్ సామాజిక సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు బ్రహ్మ రౌతు నర్సింగ్‌రావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటుకు అనువైన స్థలం ఉందని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశామని అన్నారు.

ముఖ్యమంత్రికి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని తానకుర్ది గ్రామంలో సోమవారం నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, మాజీ విండో చైర్మన్ సూర్యరెడ్డితో కలిసి గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మండల నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి, మంత్రులు, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం.. బోనస్ డబ్బులను రైతుల అకౌంట్లో వేస్తుందని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని అన్నారు. రానున్న రోజుల్లో రైతులందరికీ రుణమాఫీ చేస్తుందని తెలిపారు. త్వరలో తానకుర్ది గ్రమాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి తీరుతామని, గత ప్రభుత్వంలో ఈ గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, కానీ భూపతిరెడ్డి నాయకత్వంలో ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుదామని వారు తెలిపారు. కార్యక్రమంలో మోపాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, జలంధర్ రెడ్డి, సాయికుమార్, పాషా, గంగారం తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

- వంటశాల సిబ్బందికి డాక్టర్ స్రవంతి సూచన

నవతెలంగాణ-బాల్కొండ


వంటశాలను పరిశీలిస్తున్న డాక్టర్ స్రవంతి

మండల పరిధిలోని కిసాన్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది బాల్కొండలోని కేజీబీవీ, బీసీ మైనారిటి, ఎంజేపీ, ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాలను వంట శాల, సామాగ్రి గదులను పరిశీలించారు. వంట వారికి వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి మురళి, పర్యవేక్షకులు మేరామ్మ, మధుమతి, ఆరోగ్య కార్యకర్తలు సుజాత, జమున, స్వరూప, ఆశ కార్యకర్తలు గ్రేస్, రాధ పాల్గొన్నారు.

హాస్టల్‌ను తనిఖీ చేసిన తహసీల్దార్

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని తహసీల్దార్ గంగాసాగర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే బియ్యంను, అల్పాహారాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే మెనూను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లోని వంటగదిని, మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాయితి తదితరులు పాల్గొన్నారు.



హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న తహసీల్దార్

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి

తన కుటుంబంతో పాటు కామారెడ్డి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం తిరుపతి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆమె దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామారెడ్డి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో పాటు వ్యవసాయదారులకు పాడిపంటలు బాగా పండాలని పూజలు చేసినట్టు వివరించారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ప్రజావాణికి హాజరుకాని అధికారులపై నివేదిక పంపిస్తాం

- తహసీల్దార్ రహీముద్దీన్



ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన అధికారులు

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకాని అధికారులపై కలెక్టర్‌కు నివేదిక పంపిస్తామని తహసీల్దార్ రహీముద్దీన్ అన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో ఆరోగ్య, ఎక్సైజ్, ట్రాన్స్‌కో శాఖ తదితరులు హాజరు కాలేదని వారిపై నివేదిక పంపలేదని తెలిపారు. ముందు జరిగే కార్యక్రమానికి వచ్చేలా నివేదిక పంపుతామని వివరించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు రాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ సాజిద్, విద్యాశాఖ అధికారి రామస్వామి, ఏపీఎం మనోహర్, సూపర్వైజర్ శివలక్ష్మి, ఉపాధి, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణ స్థలం పరిశీలన



పంచాయతీ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని కాటేపల్లిలో గ్రామ పంచాయతీ నిర్మాణ స్థలాన్ని పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజనీర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాటేపల్లి గ్రామంలో పంచాయతీ నూతన భవన నిర్మాణానికి ఉపాధి హామీ ద్వారా రూ.20లక్షల నిధులు మంజూరు కావడంతో సోమవారం భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ జేఈ శ్రీకాంత్‌రెడ్డి, డిపిటి మధు బాబు, గ్రామస్థులు మల్లప్ప పటేల్, మొగులగౌడ్, మోహిద్దీన్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

త్రిలింగ రామేశ్వర ఆలయంలో 29న రుద్ర హెూమం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన త్రిలింగ రామేశ్వర ఆలయంలో కార్తీకమాస చివరి రోజైన ఈనెల 29న రుద్ర హెూమం చేయనున్నట్లు ఆలయ ధర్మకర్త కొమ్మ దత్తు తెలిపారు. మండలంలోని తాండూర్ గ్రామంలో గల చరిత్ర కలిగిన త్రిలింగ రామేశ్వర ఆలయంలో 11 జంటలతో 11 మంది వేద పండితులచే రుద్రహెూమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెూమంలో పాల్గొనదలచిన దంపతులు ముందుగా పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. 29 తేదీన ఉదయం 8 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఆలయ ధర్మకర్త కొమ్మ దత్తును ఆశ్రయించాలని ఆయన పేర్కొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ శిబిరం



వైద్య శిబిరంలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-ఎడపల్లి

లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో మండలంలోని జంలం గ్రామంలో సోమవారం డయాబెటిక్ క్యాంప్‌ను నిర్వహించారు. లయన్ డిసి మెర్సి ఆధ్వర్యంలో 35 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించారు. వారిలో 15 మందికి షుగర్ నిర్ధారణ కావడంతో వారికి తగు సూచనలను చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జీఈటి కోఆర్డినేటర్ సూర్యనారాయణ, ఎడపల్లి మండలాధ్యక్షులు మనోజ్ కుమార్, కార్యదర్శి రాకేష్‌వర్మ, కోశాధికారి గంగారెడ్డి, పుష్పలత, ప్రకాష్‌రావు, నాగ్రా కాశీనాథ్ గుప్తా, శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నగ్లూర్‌లో సూర్యచంద్రుల నాటకం ప్రదర్శన

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని నాగ్లూర్ గ్రామంలో సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజులుపాటు సూర్యచంద్రుల నాటకం ప్రదర్శిస్తున్నట్లు నాటక ప్రదర్శన గురువు బాలరాజు పంతులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు నాటకాన్ని వీక్షించి విజయవంతం చేయాలని ఆయన మండల ప్రజలను కోరారు.

చీనూరులో సాముహిక సత్యనారాయణ వ్రతం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని చీనూరు గ్రామంలో సోమవారం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో సాముహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా 35 మంది జంటలు ఈ వ్రతంలో పాల్గొన్నట్టు వారు తెలిపారు.

వినతులు పరిశీలించి.. చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజల సమస్యలపై ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 70 అర్జీలు వచ్చినట్టు తెలిపారు. ఆయా దరఖాస్తులపై ఆయా శాఖాధికారులు చర్యలు తీసుకోనున్నట్టు వివరించారు. జిల్లాలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే పనులు పూర్తిచేయాలని, పూర్తిచేసిన డేటాను ఆన్లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఎలాంటి తప్పులు జరగకుండా ఎన్యుమరేటర్ సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం, వసతిగృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న ఫలహారం, భోజనం, సౌకర్యాలను అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా, మండలస్థాయి అధికారులను ప్రతీ ఒక్క వసతి గృహానికి ఇన్చార్జిగా నియమించినట్టు వివరించారు. ఆయా అధికారులు వారికి కేటాయించిన వసతి గృహానికి వెళ్లి విద్యార్థులకు అందిస్తున్న వాటిని పరిశీలించాలని తెలిపారు. వారి పర్యటనకు సంబంధించిన వివరాలు, ఫోటోలు గ్రూప్‌లో పోస్ట్ చేయాలని పేర్కొన్నారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజావాణిలో వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్

వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

నవతెలంగాణ-కామారెడ్డి

మాచారెడ్డి మండలంలోని బంజపల్లి గ్రామంలోని మోటార్పడ్డ లొద్దిలోని వాగుపైన బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరుతూ బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాలోత్ హరిలాల్ నాయక్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంజపల్లి గ్రామం మోటర్ పడ్డ లొద్దిలో ఉన్న వాగు వర్షం పడిన ప్రతిసారి ఈ వాగులో నుండి నీరు ప్రవహించడంతో ప్రజలు ఈ వాగును దాటలేకపోతున్నారని తెలిపారు. 20 సంవత్సరాల క్రితం మాలోత్ పరింగ్య అనే వ్యక్తికి పాము కరవగా ఆస్పత్రికి తీసుకువెళ్లామంటే అప్పుడు వర్షాలు పడి వాగు దాటలేక చనిపోయాడని, ఒక సంవత్సరం క్రితం బాదావత్ చందర్ అనే వ్యక్తికి పాము కాటు వేయడం వల్ల జెసీబీ సహాయంతో ట్రాక్టర్ మీద వాగును దాటించి హాస్పిటల్‌కు తీసుకెళ్లినట్టు వివరించారు. వాగు అవతల ఉన్న ప్రజలకు ప్రతి అవసరాలకు వాగు దాటడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చెప్పిన పట్టించుకోలేదని, ఇంతకుముందు ప్రజావాణిలో వినతినిచ్చినా స్పందించలేదన్నారు. కావున ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వారిలో బీఎస్పీ జిల్లా కోశాధికారి కడమంచి సిద్ధిరాములు, కామారెడ్డి మండలాధ్యక్షుడు దుబ్బాక నవీన్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

ఫిర్యాదులపై ఉన్నతాధికారులకు నివేదిస్తాం

- తహసీల్దార్ వేణుగోపాల్

నవతెలంగాణ-పిట్లం

ప్రజావాణి ఫిర్యాదులపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని తహసీల్దార్ వేణుగోపాల్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గోడమేగావ్ - ఎంపల్లి శివారు మధ్యన గల సిద్ధి వినాయక స్టోన్ క్రషర్ ఎత్తివేయాలని ప్రజావాణి కార్యక్రమంలో గోడమేగావ్, కారేగావ్ గ్రామాల ప్రజలు విడివిడిగా వినతిపత్రం సమర్పించారని తెలిపారు. స్టోన్ క్రషర్ వల్ల గోడమేగావ్, కారేగావ్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, అసైన్మెంట్ ల్యాండ్‌లో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని, క్రషర్ చుట్టుపక్కల పంట భూముల సారవంతం కోల్పోతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మిషన్ వల్ల ప్రభుత్వ చెట్లు కొండలు ఆక్రమణకు గురవుతున్నాయని దీంతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతుందని, మైనింగ్ దోచుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా వణ్యప్రాణులు సైతం స్థిర నివాసం కోల్పోతున్నట్లు తెలిపారు. కంకర ట్రాన్స్‌పోర్ట్ వల్ల పెద్ద పెద్ద టిప్పర్లు, లారీల కారణంగా రోడ్లు ధ్వంసం కావడం, కారేగావ్ పిల్లివాగు ఎన్నిసార్లు మరమ్మతులు చేసినప్పటికీ కంకర మిషన్ ట్రాన్స్‌పోర్ట్ మూలంగా రోడ్డు ధ్వంసమవుతూ రోడ్డు పరిస్థితికు చేరుతుందని వారి ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఫిర్యాదు ఆధారంగా స్టోన్ క్రషర్ ఎత్తివేతకు జిల్లా అధికారులకు నివేదించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్, మండలస్థాయి అధికారులు గోడమే గావ్, కారేగావ్ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

అయ్యప్ప సన్నిధానానికి 90 స్టీల్ ప్లేట్లు, గ్లాసులు విరాళం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్‌లోని ఉత్తర శబరిమళ అయ్యప్పస్వామి సేవాసమితికి ప్లాస్టిక్ పేపర్లను, గ్లాసులను వాడకం నివారించడానికి సోమవారం సన్నిధానంలోని పలువురు గురుస్వాములు 90 స్టీల్ ప్లేట్లు, గ్లాసులు టిఫిన్ ప్లేట్లను అయ్యప్ప సేవా సమితికి అందించినట్లు గురుస్వామి రవిగౌడ్ తెలిపారు. 90 అన్నం ప్లేట్లు, 90 టిఫిన్ ప్లేట్లు, గ్లాసులను దత్తు గురుస్వామి, ఉదయగిరి రామారావు గురు స్వామి, ఆకుల సాయిలు స్వాములకు, అదే విధంగా సన్నిదానానికి 30 కుర్చీల దాత ముప్పిడి నగేష్ గురుస్వామి, 8 టేబుల్స్ దాత సామల చంద్రం గురుస్వామి, రెండు పెద్దవి వంట పొయ్యిల దాతలు పర్మల్ల శ్రీకాంత్ రెడ్డి గురుస్వామి, శ్రీరామ్ గురుస్వామి, వంట సామాను దాత లక్ష్మీనారాయణగౌడ్ గురుస్వాములను ఉత్తర శబరిమళ అయ్యప్ప సేవా సమితి లింగంపేట్ గురుస్వాములు చంద్రమౌళి, శ్రీకాంత్, రవిగౌడ్ గురుస్వాములు వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వాములు సిద్దాగౌడ్ స్వామి, లింగాగౌడ్ స్వామి, సతీష్‌స్వామి, రాజిరెడ్డి స్వామి, కేతావత్ రవి, స్వాములు అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు.



ప్లేట్లు అందజేస్తున్న దృశ్యం

బీఆర్ఎస్ పార్టీకి ధర్నా చేసే నైతిక విలువ లేదు

- మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్

నవతెలంగాణ-లింగంపేట్

ప్రజల విశ్వాసం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి ధర్నాలు చేసే నైతిక హక్కు లేదని టిపిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీ యుద్దీన్ విమర్శించారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు లేని ప్రేమ గిరిజనులపై ఇప్పుడు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. లగచర్ల మంటను మానుకోటకు విస్తరించాలన్న మీ ప్రయత్నాన్ని, మీ కుయుక్తులను, మీ దురాలోచనను చైతన్యవంతులైన మహబూబాబాద్ ప్రజలు తిప్పి కొట్టాలని సూచించారు. 10 సంవత్సరాల మీ పాలనలో ప్రశ్నించిన వారిని బెదిరించి జైల్లో పెట్టిన మీరు ధర్నాలు, రాస్తారోకోలు అంటూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన మీరు కోర్టు అనుమతితో ఎన్ని ధర్నాలు చేసినా దండగేనని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా పద్ధతి మార్చుకోలేదన్నారు.

29న జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కామారెడ్డి

ఈ నెల 29న జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్.వంశీ కష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరం బడ్జెట్ ఆమోదం, అభివద్ధి కార్యక్రమాలపై చర్చ వంటి అంశాలపై సమావేశం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశానికి అధికారులు, సభ్యులు సకాలంలో హాజరుకావాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

సమగ్ర సర్వే ముగింపు.. డాటా ఎంట్రీ ప్రారంభం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని 24 గ్రామ పంచాయతీలో 13,963 కుటుంబాలలో సమగ్ర సర్వే పూర్తయినట్టు ఎంపీడీవో ఎం.సంతోష్‌కుమార్ తెలిపారు. సోమవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే డాటా నమోదును ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

ఎలక్ట్రానిక్ కాంటాలు పంపిణీ

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్ ఎలక్ట్రానిక్ కాంటాలను ఐకెపి సెంటర్లకు సోమవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని అన్నారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. రైతు సంక్షేమంలో భాగంగా మద్దతు ధర నిర్ణయించి రైతుల నుంచి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని, కేంద్రాల నుంచి వడ్లను తరలించేందుకు లారీలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఆర్పిఎం 18 నుండి 20 వరకు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు భీమ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, మాజీ ఎంపీపీ గాల్‌రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ స్వామి, ఏఎంసీ డైరెక్టర్లు, నాయకులు యాదవరెడ్డి, మైపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, లింబాద్రి, వెంకటేష్, సాజిత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లను తనిఖీ చేసిన అధికారులు



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-బోధన్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బోధన్ మండల విద్యాధికారి నాగయ్య ఉప వైద్యాధికారి డా.సమత సోమవారం రాకాసిపేట్‌లోని మైనారిటీ బాలుర పాఠశాలను, పాండుఫారంలోని బాలికల మైనార్టీ పాఠశాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటశాలలో వంటలకు వినియోగించే బియ్యం, కూరగాయలు, చింతపండు కూరలు, వంట సామగ్రిని పరిశీలించారు. విద్యార్థులు రాత్రిపూట వినియోగించే దుప్పట్లు, పాఠశాల మరుగుదొడ్లను పరిశీలించారు. వారివెంట ప్రిన్సిపాల్ పద్మజ ఉన్నారు.

బ్రిడ్జ్ ఎత్తు పెంచేందుకు కొలతలు

- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన ఆర్అండ్‌బీ అధికారులు



పరిశీలిస్తున్న ఆర్అండ్‌బీ అధికారులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల కేంద్రం నుంచి వెల్లుట్ల గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుపై తిమ్మారెడ్డి గ్రామ సమీపంలో గల కళ్యాణి వాగుపై ఉన్న లో లెవెల్ వంతెన ఎత్తు పెంచాలని స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళగా.. స్పందించిన ఎమ్మెల్యే వంతెన ఎత్తు పెంచాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. సోమవారం రోడ్లు భవనాల శాఖ అధికారులు లోలెవెల్ వంతెన వద్ద కొలతలు తీసుకొని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ వంతెన పూర్తయితే ఆ మార్గంలో వెళ్లే వెల్లుట్ల, వెల్లుట్లపేట, రత్నాపూర్, తిమ్మారెడ్డి, తిమ్మారెడ్డి తండా, ఆజామాబాద్, వెంకటాపూర్, గండిపేట్ గ్రామాలకు వెళ్లే స్థానికుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా సులువు అవుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఇ. నారాయణ, ఏఇ ఐశ్వర్య, తిమ్మారెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, తిమ్మారెడ్డి గ్రామ అధ్యక్షుడు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగి మృతికి సంతాపం

నవతెలంగాణ-తాడ్వాయి

తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి లింగం మృతిచెందడంతో ఆయన ఆత్మకు శాంతి కలగాలని సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రహీముద్దీన్, ఎంపీడీవో సయ్యద్ సాజిద్, మండల విద్యాశాఖ అధికారి రామస్వామి, ఏపీఎం మనోహర్, అంగన్వాడి, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిరుపేదలకు జీవనభృతి కల్పించాలి

- అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం విస్తత ప్రచారం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-రెంజల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు సంవత్సరానికి రూ.12వేల జీవన భృతి వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం సోమవారం బోర్గం గ్రామంలో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులతో పాటు, 4000 రూపాయల పింఛన్, ఏడాదికి రూ.12,000 వేలు జీవన అభివద్ధిని వెంటనే ప్రకటించాలని వారు కోరారు. ఈ విషయంపై గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పార్వతీ రాజేశ్వర్, పుట్టి నడిపి నాగన్న, మండల అధ్యక్షులు వడ్డెన్న, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె నసీర్, కోశాధికారి సిద్ధ పోశెట్టి, సాకలి సాయిలు, కురుమే మల్లేష్, రవి, నాగుల లక్ష్మణ్, గుండ్ల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష పట్టలు పంపిణీ

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని కాటేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు కూతురు నిహారిక జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, 10వతరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష అట్టలు, పలకలు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు మల్లప్ప పటేల్, మొగులా గౌడ్, విట్టల్, హన్మాండ్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మూడు ఇసుక లారీల పట్టివేత

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని పలు గ్రామాలలో అక్రమంగా ఇసుక రవాణా తరలిస్తున్న సమాచార మేరకు స్థానిక పోలీసులు మూడు వాహనాలను ఆదివారం రాత్రి పట్టుకున్నారు. వాగులు, ఒర్రెల వద్ద రాత్రి సమయంలో నిల్వలు చేసి భారీ వాహనాల ద్వారా నిజామాబాద్, హైదరాబాద్ తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. మూడు లారీలను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. పట్టుకున్న వాహనాలను మైనింగ్ అధికారులకు అప్పగించనున్నట్లు సమాచారం.



పట్టుకున్న ఇసుక లారీలు

గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత నాది

- ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. నియోజక వర్గంలోని డొంకేశ్వర్ నుండి నుతప్పల్లి లొంకరమాలయం మీదుగా కోటి32లక్షలతో బిటి రోడ్డు పనులను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డొంకేశ్వర్ చుట్టుపక్కల గ్రామాలను అన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనది అని లింక్ రోడ్లు నూతన రోడ్లకు నిధులు ఇప్పించే బాధ్యత తనది అని పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సురేందర్, సంతోష్ రెడ్డి, మారంపల్లి గంగాధర్, చిన్న, విడిసి సభ్యులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మహిళా శక్తి కార్యక్రమాల్లో పాల్గొనాలి

- ఏపీఎం రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ప్రతి మహిళా మహిళా శక్తి కార్యక్రమాల్లో పాల్గొనాలని ఏపిఎం రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మండల మహిళా సమైక్య రిప్రజెంటివ్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళ శక్తి కార్యక్రమాలు, బ్యాంక్ లింకేజి, ఎంటర్ ప్రైజేస్, ప్రధానమంత్రి లోన్లు, స్త్రీనిధి లోన్ భీమా గురించి చర్చించారు. కార్యక్రమంలో ఏబీఎస్ రవీందర్ రెడ్డి, మండల సమైక్య కార్యవర్గ సభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మండల సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి మంత్రి పదవి రావాలని మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని కలిగోట్ గ్రామంలోని పుట్ట శివాలయం దర్శించుకుని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కి త్వరలో మంత్రి పదవి దక్కాలని శివుని వేడుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంగ్లా వసంతరావు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

28న బాలికల కబడ్డీ జట్టు ఎంపిక

- జిల్లా కబడ్డీ ప్రధాన కార్యదర్శి గంగాధర్ రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

వచ్చే నెల డిసెంబర్ 7 నుండి 1 వరకు హైదరాబాద్ లో జరిగే 71వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఛాంపియన్ షిప్ ఉమెన్స్ (బాలికల) పోటీలకు నిజామాబాద్ జిల్లా ఉమెన్స్ (బాలికల) కబడ్డీ జట్టు సెలక్షన్స్ ఈ నెల 28న నిర్వహించనున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లాప్రధాన కార్యదర్శి గంగాధర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ముప్కాల్ మండల కేంద్రంలోని 'భూదేవి ఇండోర్ స్టేడియం' లో రిపోర్ట్ చేయాలని సూచించారు. పాల్గొనే క్రీడాకారులు తమ ఆధార్ కార్డు తప్పనిసరిగా అందజేయాలని, బరువు 75 కిలోల లోపు ఉండాలని తెలిపారు. ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సౌజన్యంతో ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షుడు అంద్యాల లింగయ్య అధ్యక్షతన కొనసాగుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులకు ఉచిత భోజన వసతి కల్పిస్తున్నట్టు తెలిపారు.

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడీపై ఉద్యమం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడి తారాస్థాయికి చేరిందని, ఈ దోపిడీని ప్రభుత్వం అరికట్టాలని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనీష్, నవీన్ కుమార్, ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యు) అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి. గోదావరి, కే. సంధ్యారాణి డిమాండ్ చేశారు. ప్రచార పోస్టర్స్ ను జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో ఎన్.ఆర్. భవన్ కోటగల్లి ఆఫీసులో సోమవారం ఆవిష్కరించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్‌ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని తెలిపారు. డయాగ్నొస్టిక్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు.. ఈ దోపిడీని అరికట్టేందుకు దశలవారీగా ఉద్యమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పి.ఓ.డబ్ల్యు. జిల్లా ఉపాధ్యక్షులు సత్యక్క సహాయ కార్యదర్శి రమా, పి.వై.ఎల్.జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా, జిల్లా నాయకులు దండు మహేష్, రాజేశ్వర్, రాజు మహిళా నాయకులు నర్సక్క, పద్మ,పుష్పలత,అమూల్య,లలిత తదితరులు పాల్గొన్నారు.

ధర్మ కాంటను పరిశీలించిన అధికారి

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్న ధర్మ కాంటాలను సోమవారం జిల్లా తూనికలు, కొలతల అధికారి సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లులోని ధర్మ కాంటను తూకం వేసి సరిగ్గా ఉందోలేదో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకాలు జరిపే ప్రతి ఒక్కరు రెనివల్ చేయించుకోవాలని ఆదేశించారు. అలాగే ధర్మ కాంటాల వద్ద వాహనాలను తూకాలు వేచి బయట తూకం ఎంత వచ్చిందో చూసుకునేందుకు డిస్లే బోర్డును బయట కనిపించే విధంగా పెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో అయన వెంట కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



ధర్మకాంటాను పరిశీలిస్తున్న అధికారి

అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్ షిప్

విజేతలుగా విజయ్ హైస్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10వ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2024 పోటీలు నాగారంలోని రాజారాం స్టేడియంలో శనివారం జరిగాయి. విజయ్ హైస్కూల్ విద్యార్థులు అండర్-8 విభాగం బ్రాడ్‌ంప్లో కె. కారుణ్య (3వ తరగతి) రజత పతకం, కె.ప్రజ్విన్సాయి (3వ తరగతి), కాంస్యపతకం. 50 మీటర్ల పరుగు పందెంలో కె.కారుణ్య (3వ తరగతి) రజత పతకం. జావెలిన్ ఆటలో హెచ్. సూర్యతేజ (3వ తరగతి) బంగారు పతకం. అండర్-10 బాలుర విభాగం 300 మీటర్ల పరుగ పందెంలో సి. హెచ్. హార్దిక్ (5వ తరగతి) కాంస్య పతకం, జావెలిన్ ఆటలో ఈ.సూరజ్ (5వ తరగతి) బంగార పతకం, పి. నిధీశ్ (5వ తరగతి) రజత పతకం, లాంగ్జింప్ లో ఈ సూరజ్కు కాంస్య పతకం, అండర్-12 బాలుర విభాగం, లాంగ్జింప్ ఆటలో పి.ప్రద్యుమ్న (6వ తరగతి) బంగారు పతకం జి.రుషికేష్ (6వ) కాంస్య పతకం. అండర్-10 బాలికల విభాగం 300 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్ లో ఎం.రిత్విక్ సోనల్ (4వ తరగతి) రజత పతకాలు లభించాయి. అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించి అండర్ -8 మరియు అండర్- 10 బాలుర ఓవరాలాఛాంపియన్షిప్ అవార్డును విజయ్ హైస్కూల్ గెలుచుకుంది. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కార్యదర్శి డాక్టర్ అమృతలత అభినందించారు.

క్విజ్ పోటీలతో తెలుసుకోవాలనే ఆసక్తి పెరుగుతుంది

- జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి రవికుమార్
- ఉత్సాహంగా జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మేరా యువభారత్ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సోమవారం సుభాష్ నగర్‌లోని నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలో వివిధ కళాశాలలకు చెందిన 14 బృందాలు పాల్గొన్నాయి. రాజ్యాంగం సైన్స్ టెక్నాలజీ జనరల్ నాలెడ్జ్ ఇతర రంగాలకు సంబంధించిన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి రవికుమార్ మాట్లాడుతూ క్విజ్ పోటీలు ఇంకా ఏదో తెలుసుకోవాలనే ఆసక్తిని విద్యార్థుల్లో పెంచుతుందని తెలిపారు. భవిష్యత్తులో డివిజన్ స్థాయిలో పోటీలు నిర్వహించాలని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని వారు సూచించారు. విశిష్ట అతిథిగా హాజరైన ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మానాయక్ మాట్లాడుతూ రాజ్యాంగం మనకు హక్కులతో పాటు విధులను కూడా ఇచ్చిందని, విధులను కూడా నిర్వర్తించాలని అందుకోసం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సంకల్పం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పోటీల నిర్వాహకురాలు జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ మాట్లాడుతూ ఈ క్విజ్ పోటీల ముఖ్య ఉద్దేశం రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడం కోసమేనని తెలిపారు. ఈ పోటీలలో కాకతీయ మహిళా జూనియర్ కళాశాల యువతి యువకుల బృందం ప్రథమ స్థానంలో మరియు ఎస్.ఆర్ కళాశాల యువతీ యువకుల బృందము ద్వితీయ స్థానంలో నిలిచారు. పోటీలలో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలు మరియు మేరా యువభారత్ అందించిన నూతన సంవత్సర డైరీని అందించారు. కార్యక్రమంలో పలు జూనియర్ కళాశాల సిబ్బంది, ఎన్వైకే సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి

కమ్మర్‌పల్లి పంచాయతీ కార్యదర్శిగా గంగాజమున

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మండలంలోని కమ్మర్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా యెనుగందుల గంగా జమున సోమవారం ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, నాయకులు నూకల బుచ్చి మల్లయ్య, ఊట్నూరి ప్రదీప్, మాజీ ఉపసర్పంచ్ చిన్న గంగారం పాల్గొన్నారు.



పీహెచ్‌డీ పూర్తి చేసిన వాళ్లకు వేదిక పైన గౌరవం కల్పించాలి : వీసీకి వినతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పీహెచ్డీ పూర్తి చేసిన వాళ్లందరికీ మరోసారి వేదిక పైన గౌరవం కల్పించే విధంగా చూడాలని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరి రావుకు సోమవారం మార్యదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ స్నాతకోత్సవం లో భాగంగా నోటిఫికేషన్‌ను ఇప్పటికే విడుదల చేశారని, కానీ అందులో 2013 నుంచి 23 అకాడమీ ఇయర్ వాళ్లకు మాత్రమే ఉందన్నారు. పీహెచ్డీ పూర్తి చేసి ఇంకా కాన్వకేషన్ తీసుకొని వాళ్లకు మాత్రమే కన్వకేషన్ అవకాశం ఇస్తామనడం పట్ల రెండు మూడు రోజుల నుంచి విన్నవిస్తున్నమని వివరించారు. రెండవ స్నాతకోత్సవంలో భాగంగా రెండో కాంబినేషన్లో భాగంగా దాదాపు 80 నుంచి 100 మంది పిహెచ్డి పూర్తి చేయడం శుభ పరిణామమని, కాబట్టి దాదాపు పీహెచ్డీ పూర్తి చేసిన వాళ్లందరికీ మరోసారి వేదిక పైన గౌరవప్రదంగా ఇవ్వాలని విన్నవించారు. అనంతరం వీసీ స్పందించి అందరికీ గౌరవప్రదంగా ఇవ్వడానికి అన్ని అవకాశాలు చుస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి, యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ సరిత, డాక్టర్ పిబి సత్యం, డాక్టర్ జి రమేష్, డాక్టర్ జి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నలంద పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

- బాలల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- ఆర్మూర్

మున్సిపాలిటీ పరిధిలో మామిడిపల్లి నలంద హైస్కూల్ లో సోమవారం బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ సాగర్ జ్యోతి ప్రజ్వలన చేయగా. కరెస్పాండెంట్ ప్రసాద్ పూజ చేసి కార్యక్రమం ప్రారంభించారు. సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర గూర్చి తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా చేసి వారి అనుభవాలు తెలిపారు. భవిష్యత్‌లో తాము ఉపాధ్యాయులుగా కావాలి అనుకొంటున్నామని చెప్పారు. మధ్యాహ్నం చిల్డ్రన్ డే నిర్వహించారు. విద్యార్థులు వారి డ్యాన్సులు, ఉపన్యాసాలు, ఫ్యాన్సీ డ్రెస్‌షో పాల్గొనిఉపాధ్యాయులను, వారి తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. ఒలంపియాడ్ స్కూల్ , ప్రీస్కూల్ విద్యార్థులకు ఈ నెలలో నిర్వహించిన ఎస్ఏ వన్ పరీక్షలో మొదటి మూడు ర్యాంక్స్ సాధించిన విద్యార్థులకు పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



స్వయంపాలనలో పాలొగన్న విద్యార్థులు



డ్యాన్సులు చేస్తున్న చిన్నారులు

కస్తూర్బా పాఠశాల, వసతిగృహం పరిశీలన

నవతెలంగాణ-మెండోర/ ఏర్గట్ల/ఆర్మూర్

మండలంలోని పోచంపాడ్ బాలికల, బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల రిజిస్టర్, బియ్యం స్టాక్ రిజిస్టర్ లను, భోజన మెనూ నాణ్యతను పరిశీలించారు. అనంతరం మరుగుదొడ్ల సౌకర్యం, నీటి సదుపాయం పరిశు భ్రతను గురించి విద్యార్థులతో చర్చించి వారి అభిప్రాయాలలో అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్య ఆరోగ్య సిబ్బంది సహకరించే విధానాన్ని కూడా తెలుసుకున్నారు. బాలికల భద్రత కోసం ప్రతిరోజు హాస్టల్లో ఇద్దరు రాత్రి సమయంలో ఉండాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. వారి వెంట పాఠశాలల ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు, సిబ్బంది ఉన్నారు.

ఏర్గట్ల:మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను, బాలుర వసతి గృహాన్ని సోమవారం మెడికల్ ఆఫీసర్ రక్షిత సందర్శించారు. తరగతి గదులు, వంట గది,మూత్రశాలలను పరిశీలించారు. ఆహారాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని పాఠశాల అధికారి, వసతి గృహాధికారికి సూచించారు. చలి కాలంలో విద్యార్థులు జ్వరాలు,వివిధ రోగాల బారిన పడే అవకాశం ఉందని, వారిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్.ఓ సంధ్యారాణి, బాలుర వసతి గృహధికారి సంతోష్ , హెల్త్ అసిస్టెంట్ పండరి,తదితరులు పాల్గొన్నారు.



మెండోర : వంటగదిరి పరిశీలిస్తున్న ఎంఈవో

భోజనశాలలు తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

ఆర్మూర్:పట్టణంలోని ఏరియా ఆసుపత్రి, మామిడిపల్లిలోని మోడల్ స్కూల్ లను సోమవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రమేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట పాత్రలను శుభ్రంగా ఉంచాలని వంట చేసే వ్యక్తులు చేతులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని వంట చేయాలని వారికి సూచించారు. కుళ్లిన కూరగాయలు కానీ నాణ్యతలేని ఆహార పదార్థాలను వంటలో వాడకూడదని హెచ్చరించారు. వంటగది పరిసరాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కృష్ణమూర్తి, సబ్ యూనిట్ అధికారి సాయి, జక్కుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇచ్చిన మాట కట్టుబడి ఉన్నాం
- ఐడిసిఎంఎస్ చైర్మన్ తారచంద్ నాయక్



సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని, ఎన్నికల సమయంలో ప్రజలకు, రైతులకు, మహిళలకు, యువకులకు ఇచ్చిన ప్రతి హామీ కి కట్టుబడి ఉన్నామని, దానిలో భాగంగానే సన్న రకం ఒక క్వింటాళ్ ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ను అందజేస్తున్నమని ఐడిసిఎంఎస్ చైర్మన్ తారా చంద్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం డిచ్ పల్లి మండలం లోని రాంపూర్ సహకార సొసైటీ అద్వర్యంలో సన్న రాకం ధాన్యానికి రూ. 500 బోనస్ రైతుల ఖాతాలో జామ కావడం తో రైతులతో కలిసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఐడిసిఎంఎస్ చైర్మన్ తారా చంద్ నాయక్ మాట్లాడుతూ కోనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం విక్రయించాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా అమలు చేయని రైతు రుణమాఫీ చేశారని, రూణమఫీ కానీ రైతులు అధైర్య పడకుండా ఉండాలని, త్వరలో వారందరి రూణమఫీ వస్తుందని వివరించారు. అంతకు ముందు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమం లో మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొలసాని శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఓబీసీ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ స్వామి, సొసైటీ డైరెక్టర్ రాజ్ కుమార్, సాయన్న, గంగారం, రాంపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల కార్యదర్శి లచ్చుమొల్ల దత్తాద్రి, కమలాపూర్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోపాల్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు నర్స గౌడ్, సందీప్, రాహుల్, నర్సారెడ్డి, చిన్నారెడ్డి, సీనియర్ నాయకులు సాయన్న, నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ

కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- ఐఎఫ్‌టీయూ, టియుసిఐ, ఏఐకేఎంఎస్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/ధర్పల్లి

కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ జాతీయ కమిటీల పిలుపులో భాగంగా ఈనెల 26న జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ఐఎఫ్‌టీయు నాయకులు తెలిపారు. సోమవారం నగర కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఐఎఫ్టీయు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ నగర సహాయ కార్యదర్శి ఎం.మోహన్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీసం వేతనం నెలకు 26వేలు, పెన్షన్ 10వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ ఆపాలని, గృహాలకు ఉచిత విద్యుత్ 300 యూనిట్స్ వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూ సేకరణ చట్టం 2013ను, అటవి హక్కుల చట్టం 2006ను అమలు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు అమలు చేయాలని, రోజుకు కనీస వేతనం 600 ఇవ్వాలని అన్నారు. అన్ని పంటలకు ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం మద్దతు ధరలను ప్రకటించాలన్నారు. రైతులందరికీ పూర్తిగా వంట రుణాలను మాఫీ చేయాలనే డిమాండ్లతో జిల్లా కేంద్రాలలో నిర్వహించే నిరసన కార్యక్రమాలలో కార్మికులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు నగర నాయకులు. మల్లేష్, గంగాధర్, వకీల్, విజయ్, సంజు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, రైతు సంఘాల ఆద్వర్యంలో జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లిలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ... కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త కార్మిక రైతు, సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో కార్మిక రైతు సంఘాల ఐక్య కార్యకరణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. రాజీవ్ గాంధీ ఆడిటోరియం వద్ద సభ, అనంతరం ధర్నా చౌరస్తా వరకు భారీ ర్యాలీ ఉంటుందన్నారు. పెరుగుతున్న ధరలను తగ్గించాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను జీఎస్టిలో చేర్చాలన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న హామీని అమలు చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను ఎత్తివేయాలని, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు కంపెనీలకు అప్పగించొద్దన్నారు. పై డిమాండ్ల సాధన కోసం రేపు జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కార్మికులోకానికి పిలుపునిచ్చారు. సమావేశంలో టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా నాయకులు కే.సాయన్న, రవి, గంగాధర్ పాల్గొన్నారు.

ధర్పల్లి : నరేంద్ర మోడీ సర్కార్ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా 26న మంగళవారం నిజామాబాద్‌లో జరిగే ప్రదర్శనను జయప్రదం చేయాలని రైతాంగానికి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, దాసు లు విజ్ఞప్తి చేశారు. ధర్పల్లి మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు కారల్ మార్క్స్, నాయకులు వి.పద్మ, సంజీవ్ పాల్గొన్నారు.

సంచార బీసీలోని కులాలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఇవ్వాలి

నవతెలంగాణ- నవీపేట్

ఏడు దశాబ్దాల తర్వాత బీసీ- ఏ జాబితాలో చేర్చిన 13 సంచార కులాలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లను కల్పించాలని హైదరాబాద్ బిసి కమిషన్ కార్యాలయంలో బీసీ కమిషన్‌కు సోమవారం 13 సంచార కులాల రాష్ట్ర కమిటీ తరఫున విన్నవించారు. ఈ సందర్భంగా సంచార జాతుల రాష్ట్ర నాయకులు మోహన్ చవాన్ పవార్ కైలాష్ మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా ఎటువంటి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్లను పొందలేదని తెలిపారు. తమ సామాజిక వర్గాల అభివృద్ధి కోసం ఎంబీసీ జాబితాలో చేర్చడం, ప్రత్యేక ఫెడరేషన్ లేదా కార్పోరేషన్ ఏర్పాటు, గ్రామ పంచాయతీ, మండల పరిషత్ జిల్లా స్థాయిలో నామినేటెడ్ పదవులను కేటాయించాలని అన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల మంజూరులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని బీసీ కమిషన్‌ను కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నేడు అన్నదాన సత్రం

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం (2వ పంథా) ఆధ్వర్యంలో భీమన్న ఉత్సవాలు రెండవ రోజు ఘనంగా జరిగాయి. సోమవారం భీమన్న గదల ఊరేగింపు చేపట్టారు. మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సంఘానికి సంబంధించిన కొందరు యువకులు గల్ఫ్‌లో ఉండగా ఉత్సవాలకు సహకారాన్ని అందించినట్లు సంఘ పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు కంచు శ్రవణ్ కుమార్, కంచు గంగాధర్, ఎర్రోళ్ల విజయ్, కంచు ముత్యం, కంచు సతీష్, కార్తిక్, జువ్వన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు..

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని తిమ్మారెడ్డి తాండ గ్రామానికి చెందిన దరావత్ శారద (28)కి గత 10సంవత్సరాల క్రితం వివాహమైంది. ఇద్దరు పిల్లలున్నారు. శారద గత కొన్ని రోజుల నుండి కడుపు నొప్పితో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స చేయించుకుంటుంది. అయినా తగ్గకపోవడంతో విరక్తి చెంది ఈనెల 24న ఆమె భర్త గేదెలను కట్టివేసేందుకు పొలానికి వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి శారద ఉరేసుకుంది. ఆమె భర్త తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి ఆమె ఇంట్లో ఉరేసుకుని కనిపించడంతో హుటాహుటినా ఎల్లారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. డాక్టర్లు పరిశీలించి అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలిపారు. శారద భర్త దేవిసింగ్ ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

డిసెంబర్ 4న జాతీయ సాధన సర్వే

నవతెలంగాణ-కామారెడ్డి

డిసెంబర్ 4న జిల్లా వ్యాప్తంగా 3, 6, 9 తరగతుల విద్యార్థులకు నేషనల్ అచీవ్మెంట్ సర్వే నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వేలో పాల్గొనడానికి జిల్లా వ్యాప్తంగా 150 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లుగా బిఈడి, పి.జి చదువుతున్న విద్యార్థులను ఎంపిక చేసినట్టు వివరించారు. వీరికి ఈ నెల 26, 28వ తేదీలలో శిక్షణ ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా 92 మంది పరిశీలకులను నియమించామని తెలిపారు. దీనికోసం ఇప్పటికీ 3సార్లు మాక్‌టెస్ట్ అన్ని పాఠశాలలలో నిర్వహించామని వివరించారు. జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసి, మాక్ టెస్ట్ పేపర్‌లను విశ్లేషణ చేయించి, మోడల్ పేపర్లను, క్వశ్చన్ బ్యాంకులను విస్తృతంగా ప్రాక్టీసు చేయించి విద్యార్థులను, పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసి మన జిల్లాను ఉన్నత స్థాయిలో నిలపాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 4 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఎన్ఏఎస్ సన్నద్ధత కోసం ప్రత్యేక పిరియడ్ నిర్వహించాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

పనులు నాణ్యతతో చేపట్టాలి

- ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు
- గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్/మద్నూర్

పనులు నాణ్యతతో చేపట్టాలని ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు ఆదేశించారు. సోమవారం మండలంలోని జగన్నాథ్‌పల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ ద్వారా పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు కాగా భూమిపూజ చేసినట్లు తెలిపారు. నాణ్యత లోపం లేకుండా నిర్మించాలని సదరు గుత్తేదారునికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంతిబాయి, మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మొగులగౌడ్, కల్లూరి పండరీ తదితరులు పాల్గొన్నారు.


పెద్దకొడప్‌గల్ : భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

సీసీ రోడ్డు, అంగన్వాడీ సెంటర్ నిర్మాణం కోసం భూమిపూజ..

మద్నూర్ : మద్నూర్ ఉమ్మడి మండలంలోని నూతనంగా ఏర్పడిన డోంగ్లీ మండలం కుర్ల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు, అలాగే ధోతి గ్రామంలో అంగన్వాడీ భవనం నిర్మాణాల కోసం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రాజు పటేల్, సీనియర్ నాయకులు నాగేష్ పటేల్, హనుమాన్లు, స్వామి, రామ్‌పటేల్, ఏఎంసి వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ ఇరు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి చేస్తా..

తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక మూడు రాష్ట్రాలకు పూర్తిగా సరిహద్దులో ఉన్న మద్నూర్ మార్కెట్ కమిటీ పరిధిలో వ్యవసాయ రైతులకు అండగా ఉంటూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు సహకారంతో కృషి చేస్తానని చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సౌజన్య రమేష్ తెలిపారు. సోమవారం మద్నూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా ఆమె ఎమ్మెల్యే సమక్షంలో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్నూర్ మార్కెట్ కమిటీ పరిధిలో మద్నూర్, జుక్కల్, డోంగ్లి మూడు మండలాలున్నందున వ్యవసాయ రైతులకు అండగా ఉంటానని తెలిపారు. చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, డైరెక్టర్లు బాధ్యతలు చేపట్టారు. పదవీ బాధ్యతల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జుక్కల్ ఎమ్మెల్యేకు మార్కెట్ కమిటీ తరపున ప్రత్యేకంగా సన్మానించారు. ఎమ్మెల్యేతో పాటు చైర్మన్ వైస్ చైర్మన్‌లకు, డైరెక్టర్‌లకు మార్కెట్ కమిటీ కార్యదర్శి రామ్‌నాథ్ సన్మానించారు. ఈ పదవి బాధ్యతల కార్యక్రమానికి మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి రమ్య హాజరయ్యారు.

మహాత్మా బసవేశ్వర మహరాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా బసవేశ్వరుడు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గ్రామస్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. అలాగే పెగాడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహాలక్ష్మి ఆలయాన్ని ప్రారంభించారు. రైతులు చెరుకు పంట సాగుకై ముందుకు రావాలని వ్యవసాయ శాఖ అధికారులు చెరుకు పంట సాగుకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ప్రభుత్వం సన్నధాన్యం పండించిన రైతులకు బోనస్ డబ్బులు జమచేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు మారుతిరావు పటేల్, గంగాశంకర్, మందర్న రవి, నాగేశ్వరరావు, అల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పూడిక పనుల్లోనూ నాణ్యత లోపం



నవతెలంగాణ-పొతంగల్

మండల కేంద్రం నుంచి ఏ గ్రామానికి వెళ్లాలన్నా.. రోడ్లు గుంతలమయంగా మారాయి. దీంతో వాహనదారులకు కష్టంగా మారింది. అయితే కొద్ది రోజుల క్రితం రోడ్లపై గుంతలను పూడ్చారు. కానీ పూడిక పనులు సరిగా చేయలేదు. దీంతో కొన్ని రోజులలోనే రోడ్లన్నీ యథాస్థితికి చేరుకున్నాయని ప్రజలు వాపోతున్నారు. పూడికలైనా నాణ్యంగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మాజీ జడ్పీటీసీ మాతృమూర్తికి పలువురి నివాళి


నివాళి అర్పిస్తున్న పలువురు

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమలగౌడ్ తల్లి తీగల సత్తమ్మ గురువారం మృతిచెందడంతో బాధిత కుటుంబాన్ని జహీరాబాద్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ మహ్మద్ ఇలియాస్, ప్రముఖ పారిశ్రామికవేత్త తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దశ దిన కర్మ కార్యక్రమంలో సోమవారం వారి కుటుంబానికి ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రమేష్‌గౌడ్, సుతారి రమేష్, దోమకొండ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, నాయకులు రామస్వామి గౌడ్, నల్లపు శ్రీనివాస్, షమ్మి, కామారెడ్డి ప్రసాద్, గంగాధర్, ఆబ్రబోయిన స్వామి, సీతారాం, ప్రసాద్, రమేష్, మాజీ జెడ్పిటిసిలు మనోహర్‌రెడ్డి, శ్రీలత సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖజానా కుంటలో మొరం తవ్వకాలు

- అడ్డుకున్న నీలా మత్స్యకారులు, గ్రామస్తులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని ఖజానా కుంట నుంచి పంట పొలాలకు వెళ్లే రోడ్ల మరమ్మతులపై మొరం తవ్వకాలు చేపట్టగా నీలా గ్రామానికి చెందిన మత్స్యకారులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. తమ గ్రామంలోని 10 చెరువులకు నీటిని నిలువ చేయడానికి వాడుకునే ఖజానా కుంట గొలుసుకట్టు చెరువులో నుంచి మట్టిని తొలగిస్తే తమకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే తహసీల్దార్ శ్రావణ్ కుమార్ ఘటనా స్థలానికి విచ్చేసి మత్స్యకారులతో చర్చించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకే మొరం పనులను ప్రభుత్వ రోడ్లకు వినియోగించుకుంటున్నారని, నీటిపారుదల శాఖ మైన్స్ అధికారులు ఆదేశాల మేరకు ఎంత లోతులో నుంచి మొరం తీసుకువెళ్లాలని వారు నిలదీయగా.. మూడు ఫీట్ల లోతు నుంచి మొరం తీసుకోవచ్చని తెలపడంతో, తమ చెరువులో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని వారు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మొరం తవ్వకాలను చేపట్టాలని, దానికి సంబంధించిన ప్రభుత్వానికి చెల్లించాల్సిన డబ్బులు చెల్లించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఇప్పటివరకు మొరం తీసిన గుంతలను మెజర్మెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. దీంతో ఈ విషయం సబ్ కలెక్టర్ దృష్టికి తహసీల్దార్ తీసుకు వెళ్లగా ప్రస్తుతానికి మొరం పనులను నిలిపివేయాలని చెప్పడంతో ఆయన కాంట్రాక్టర్‌తో మాట్లాడారు.


తవ్వకాలను పరిశీలిస్తున్న తహసీల్దార్

లారీల కొరత

- సోయాకు రైతుల కాపలా

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో సింగిల్ విండో ఆధ్వర్యంలో సోయా పంటను కొనుగోలు చేస్తున్నారు. అయితే సోయా తూకం వేసి బస్తాలను లారీలు దొరకడం లేదంటూ తరలించడం లేదు. దీంతో రైతులు తమ ధాన్యం బస్తాలకు కాపలాగా ఉంటున్నారు. ఈ విషయాన్ని మద్నూర్ సింగిల్‌విండో కార్యదర్శి బాబురావును వివరణ కోరగా.. లారీలు దొరకడం లేదని, లారీల కోసం బోధన్ వెళుతున్నట్టు తెలిపారు. వారం రోజుల నుంచి రైతులు ఇబ్బందులు పడుతున్నారంటూ కార్యదర్శిని ప్రశ్నించగా.. లారీలు లభించక లారీల కోసం బోధన్‌కు వెళ్తున్నానని తెలిపారు.


సోయా బస్తాలకు రైతుల కాపలా

21వ అఖిల భారత పశుగణన ప్రారంభం

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ మండలంలో 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని మండల పశువైద్యాధికారి దేవేందర్ సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి భారతదేశంలో ప్రతి గ్రామంలో పశుగణన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు వివరించారు. ఇందులో భాగంగా ప్రతి కుటుంబంలో ఎన్ని పశువుల సంపద, ఏ రకం పశుసంపద ఉందనే విషయాన్ని అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఈ పశుగణన ఆధారంగా భారతదేశంలో పశు సంవర్ధక శాఖకు సంబంధించిన పథకాలు రూపొందించడంలో కీలకపాత్ర ఉంటుందన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ పశుసంవర్ధక శాఖ అధికారులు వస్తున్న సమయంలో అధికారులకు సహకరించి పశువుల వివరాలు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్యూమెటర్స్ సురేష్, మహేష్‌గౌడ్, కృష్ణ, అనిత, సందీప్, భరత్, తదితరులున్నారు.


గణనను ప్రారంభించిన అధికారులు

దొంగలను పట్టుకున్న పోలీసులకు ప్రశంసపత్రం అందజేత

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్, ఆయిల్‌ను ఎత్తుకెళ్లిన దొంగలను చాకచక్యంగా త్వరగా పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్టు నిజాంసాగర్ ఎస్సై సుధాకర్, కానిస్టేబుల్స్ శ్యామ్, వస్సిను కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ అభినందించి వారికి ప్రశంసపత్రాన్ని సోమవారం అందజేశారు.

జిల్లాస్థాయి వంటల పోటీల్లో ప్రథమ బహుమతి


బహుమతి అందుకుంటున్న పాండు దంపతులు

నవతెలంగాణ-గాంధారి

కామారెడ్డి జిల్లా స్థాయిలో మధ్యాహ్న భోజన కార్మికులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన వంటల పోటీల్లో గాంధారి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహిస్తున్న పాండు దంపతులు జిల్లాస్థాయి వంటల పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ప్రథమ బహుమతి గెలుచుకున్న పాండు దంపతులకు జిల్లా విద్యాధికారి రాజు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందజేశారు. జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకున్న పాండు దంపతులను పలువురు అభినందించారు.

మానవ హక్కుల వేదిక
నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- మూడోసారి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన గడ్డం గంగులు

నవతెలంగాణ-బోధన్

మానవ హక్కుల వేదిక (హెచ్ఆర్ఎఫ్ హ్యూమన్ రైట్స్ ఫోరం) జిల్లా నూతన కమిటీని ఆదివారం జరిగిన జిల్లా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు పర్యవేక్షణలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సాలూర మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గడ్డం గంగులు మూడోసారి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎండి అహ్మద్(బోధన్), పిట్ల సరితా అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలంగాణ యూనివర్సిటీ (నిజామాబాద్), ప్రధాన కార్యదర్శిగా గొంట్యాల రమేష్(న్యాయవాది నిజామాబాద్), సహాయ కార్యదర్శులుగా వేములపల్లి అరుణ రేఖ లెక్చరర్ (నిజామాబాద్), ఎస్.జగన్ న్యాయవాది (ఆర్మూర్), కోశాధికారిగా ఆకుల సత్యనారాయణ (నిజామాబాద్), కార్యవర్గ సభ్యులుగా మీనా సహనీ, అరుణ్ కుమార్, మారుతి, జి.శ్రీనివాస్, జి.అన్వేష్, పోచన్న, రామాగౌడ్, కృష్ణ గోపాల్ రావు, నరేందర్ తదితరులను ఎన్నుకున్నారు.


ఎన్నికైన జిల్లా కమిటీ

పరిరక్షణ కార్యక్రమానికి ఎస్సీ విభాగం నేతలు

నవతెలంగాణ-తాడ్వాయి

ఢిల్లీలోని ఏఐసీసీ భవన్‌లో సోమవారం నిర్వహించిన భారత రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో పాల్గొనడానికి కామారెడ్డి, మేడ్చల్ జిల్లాల అధ్యక్షులు మద్దెల బాగయ్య పతి కుమారులు పాల్గొననున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గైని శివాజీ తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగ హక్కులను కాలరాయడానికి ప్రయత్నిస్తోందని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి జాతీయ అధ్యక్షులు లిలోతియా, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగర్తి ప్రీతములు ఎస్సీ విభాగానికి న్యాయం జరిగే విధంగా మాట్లాడతారని తెలిపారు.

విద్యుత్ ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తాం



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో ఓ ఫిర్యాదు అందినట్లు డి.ఇ. విజయసారథి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగిరెడ్డిపేట్‌లో విద్యుత్ పోల్ (స్తంభం) పాడైనట్లు ఫిర్యాదు చేశారని, పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. విద్యుత్ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటామని, వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సందర్శకులతో కిటకిటలాడిన దక్షిణ కాశీ

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని దక్షిణ కాశీ శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయంలో సోమవారం కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా సందర్శకులు పెద్దఎత్తున దర్శనం కోసం పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో శ్రీధర్ తెలిపారు. తెల్లవారుజాము నుంచి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ అధికారులు నిర్వహించారు.

మాలల సింహగర్జనను విజయవంతం చేయండి

- బంటు భూమేష్

నవతెలంగాణ-సదాశివనగర్

వచ్చే నెలలో డిసెంబర్ 1న హైదరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాల సింహగర్జనను విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా మాలల ఇన్చార్జి బంటు భూమేష్ సోమవారం తెలిపారు. ఆర్అండ్‌బీ అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లా మాలలు, మాల ఉద్యోగులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు, మహిళలు, డాక్టర్లు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు జిల్లా నుంచి అత్యధికంగా వెళ్లి విజయవంతం చేయాలని కోరారు.

జాతీయ అధ్యక్షుడిని కలిసిన కలిసిన జిల్లా అధ్యక్షులు



నవతెలంగాణ-సదాశివనగర్

ఢిల్లీలోని ఏఐసిసి భవన్‌లో జాతీయ అధ్యక్షులు రాజేష్ విలోతియాను కామారెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల బాలయ్య సోమవారం కలిశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ.. నవంబర్ 26న జరిగే రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా నుంచి ఎంతమంది వచ్చారో ఆరా తీశారు. దళిత విభాగంలో పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ దళిత విభాగం రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం తప్పకుండా న్యాయం చేస్తారని తెలియజేశారు.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని చిన్న బజారులో సోమవారం షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగి రెండు లక్షల ఆస్తి నష్టం జరిగినట్టు అగ్ని మాపక అధికారి మధుసూదన్ రెడ్డి తెలిపారు. మెండోరా మండలంలోని బుస్సాపూర్ గ్రామానికి చెందిన ఆఫ్లేట్ గణేష్ ఐదు సంవత్సరాల నుండి వడ్రంగి పని చేసుకుంటూ అద్దెకు ఉంటున్నాడు. జ్వరం రావడంతో పడుకొని ఉండగా అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. చుట్టుపక్కల వారు సమాచారం ఇవ్వగా అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పి వేశారు. కట్టుకునే బట్టలు సైతం అగ్నికి ఆహుతి అయ్యారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-బాల్కొండ

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బాల్కొండ, ఇత్వార్ పేట్ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతో చెక్కులు మంజూరైనట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ యాదవ్, ఎనుగందుల శ్రీనివాస్, పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎం ఎ షాహిద్, పార్టీ మైనారిటీ అధ్యక్షులు షేక్. ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వీరభద్ర స్వామి ఉత్సవాలు


అగ్నిగుండంలోంచి నడుస్తున్న పలువురు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలోని జంగంగల్లిలో గల వీరభద్ర స్వామి ఆలయంలో గత మూడు రోజులుగా కొనసాగిన ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలు ఆలయ పూజారులు సంఘయప్ప శివప్ప ఆధ్వర్యంలో చేపట్టారు.